

# లేగ పిలిచింది

తిరుమలశ్రీ

'వినా వేంకటేశం ననాథో ననాథ
స్సదా వేంకటేశం స్మరామి స్మరామి ...'

- తుళ్లి పడి లేచింది మహిష. లైటు వేసి గడియారం వంక చూసింది. పావు తక్కువ ఆరయింది.

'హరే వేంకటేశ ప్రసీద ప్రసీద
ప్రియం వేంకటేశ ప్రయచ్ఛ ప్రయచ్ఛ...,

- పక్కింటి టేపులోంచి సుప్రభాతాలు వినవస్తున్నాయి.

ఇంటావిడ జానకమ్మ రోజూ తెల్లవారుఝామునే లేచి రికార్డర్‌లో వేంకటేశ్వర సుప్రభాతాలు పెట్టుకుని పనిచేసుకుంటూంటుంది.

'కౌసల్యా సుప్రజా రామ...' అనే సరికి తట్టిలేపినట్టుగా మెలకువ వచ్చేస్తూంటుంది మహిషకు రోజూ.

అలాంటిది ఆరోజు సుప్రభాతాలు సగమయిపోతున్నా మెలకువ రాకపోవడం ఆశ్చర్యం గొలిపింది. ఆ రోజు జానకమ్మ గారిక్కూడా లేటయినట్టుంది. ఎంచేతో!

'అంబా...' అన్న ఇంటివారి లేగదూడ అరుపు, దానితో పాటే దాని పెనగులాట వినవచ్చాయి.

"నిలవ్వే మొద్దా! నీ అమ్మ దగ్గర పాలు ఏరుల్లా కారడం లేదు. కుడితేగతి నీకు" అంటూ ముద్దుగా మందలిస్తోంది జానకమ్మ లేగదూడను.

పెరట్లోకి నడిచింది మహిష. మంచులో తడిసిన మల్లెపూవులా వుంది ఊరంతా.

"ఏమిటి పిన్ని గారూ, లేగ మారాం

చేస్తోందా ఏమిటి?" అంటూ పలకరించింది. మహిష, జానకమ్మను.

ఇంటావిడ జానకమ్మకు సుమారు యాభై ఏళ్లుంటాయి. మనిషి ఆరోగ్యంగా వుంటుంది. ఇంటి పనంతా ఆవిడే చేసుకుంటుంది. మనిషి ఆరోగ్యంగా వున్నందున ఇంటెడు పనీ ఒంటరిగా చేసుకో గలుగుతోందో, లేక రోజంతా ఒళ్లొంచి పనిచేయడం వల్ల ఆవిడ ఆరోగ్యంగా వుందో తెలీదు.

ఇంటివారి ఆవుకి పొదుగు వట్టిపోయింది. లేగకు కుతపడానికి పాలు లేవు. అందుకే దానికి ప్రత్యేకంగా మేత వేయడానికి జానకమ్మ ప్రయత్నం . లేగను తల్లికి దూరంగా కట్టేసినంత మేతవేసినా తినకుండా 'అంబా' అంటూ తల్లి దగ్గరకే పరుగెత్తుతుందది. పాలు రాకపోయినా తల్లి పొదుగునే చప్పరిస్తుందిగాని, కుడితి పెడితే తాగనంటుంది.

మహిష ప్రశ్నకు జవాబుగా, "ఏం చెప్పమంటావు మహిషమ్మ తల్లీ? ఈ లేగ నా దుంప తెంచేస్తోందనుకో. తల్లి పాలకు నోచుకోలేదు గదా పాపం అని కుడితి పడుతూంటే, తననేదో చేసేసినట్టు 'అంబా' అంటూ ఒకటే అరుపులు. పలుపు తెంచుకుని తల్లి దగ్గరకు పరుగులు పెడుతోంది పిచ్చి ముండ!" అంది జానకమ్మ లేగను ప్రేమగా నిమురుతూ.

"నిజంగా అది పిచ్చి ముండే లెండి" అంటూ నవ్వేసి తన పనిలో పడిపోయింది మహిష.

అరగంట తరువాత బుజ్జిగాణ్ణి లేపడానికి గదిలోకి వెళ్లిందామె. చలికి ముడుచుకుని పడుకున్నాడు. మూడేళ్ల బుజ్జి. నిద్రలో వాడి అమాయకపు వదనం చూస్తే ముద్దేసుకొచ్చింది. వాడి నిద్ర చెడగొట్టడానికి మనసొప్పలేదు. కాని, లేపక తప్పలేదు.

"బారెడు పొద్దెక్కినా నిద్రేనా? లేవండి" అంటూ, తలగడను కావలించుకుని మరీ నిద్రపోతూన్న భర్త మీద బుజ్జిని కూర్చోబెట్టిందామె. ఆవులిస్తూ లేచి కూర్చున్నాడు మూర్తి.

బుజ్జిగాడికి బలవంతంగా కాల కృత్యాలు తీర్చింది. ఓ పక్క వంట చేసుకుంటూనే మరో పక్క బుజ్జిగాణ్ణి తయారు చేసింది. మూర్తి తన పనులు ముగించుకుని న్యూస్ పేపర్ పట్టుకుని




కూర్చున్నాడు. అతని వీక్‌నెస్ అది. భార్యకు పనిలో సాయపడాలని మనసులో వున్నా, న్యూస్ పేపర్ వస్తే మాత్రం దాన్ని తిరగవేయందే వుండలేడు. మహిషకు పాతికేళ్లుంటాయి, బ్యాంక్‌లో పనిచేస్తోంది. భర్త మూర్తి ఓ ప్రయివేట్ కంపెనీలో అసిస్టెంట్ మానేజర్. మూడేళ్ల బుజ్జి వారి సంతానం. నెల్నాళ్ల క్రితం వరకు మూర్తి తల్లి ఉండేది కనుక బుజ్జిగాడి సమస్య లేక పోయింది ఆ దంపతులకు. కాని, నెల క్రితం ఆవిడ చెప్పాచేయకుండా కాలం చేయడంతో అసలు కష్టాలు ఆరంభ మయ్యాయి వారికి.

దంపతులిద్దరూ ఉద్యోగాలకు పోతే రోజంతా ఆ పసివాణ్ణి చూసేవారు లేరు. ఇరు పక్కలా అందుకు ఉపకరించే బంధువులూ కనిపించలేదు. పిల్లాణ్ణి పనిపిల్ల మీద వదిలి వెళ్లడం ఇద్దరికీ ఇష్టం లేదు. అందుకే మహిషను ఉద్యోగం మానెయ్యమన్నాడు మూర్తి, బుజ్జిగాడు కొంచెం పెద్దయ్యేంత వరకు. నిజానికి మూర్తికి వచ్చే జీతంలో ఆ చిన్న కుటుంబం సౌఖ్యంగానే గడిచి పోతుంది. అయినా చక్కటి బ్యాంకు ఉద్యోగం వదులుకోవడం మహిషకు సుతరామూ ఇష్టంలేదు. భర్త ఎంత బోధించినా ఉద్యోగం మానను గాక మాననంది.

చివరకు ఓ 'క్రెష్' లో చేర్పించారు బుజ్జిని. ఉదయం బ్యాంక్‌కి వెళ్లేప్పుడు వాణ్ణి క్రెషెలో విడిచి పెడుతుంది మహిష. సాయంత్రం వచ్చేప్పుడు తీసుకువస్తుంది. ఆ సెంటర్‌లో ఓ పదిహేను మంది పిల్లల దాకా వున్నారు. అంతా ఇంచు మించు బుజ్జి వయసు వాళ్లే. అక్కడ పిల్లకు రక రకాల బొమ్మలిచ్చి ఆటలాడించడం, పాటలు పాడించడం, తిండి తినిపించి, నిద్ర పుచ్చడం వగైరాలు చేస్తారు.

ఉదయమే తనతోపాటు చలిలో ఆ పసివాణ్ణి కూడా లేపి కూర్చోబెట్టడం మనసుకు బాధగానే వున్నా, గత్యంతరం లేదు మహిషకు. ఇంటి పనంతా ఒక ఎత్తు, బుజ్జిగాణ్ణి తయారు చేయడం మరో ఎత్తూను. అన్నేళ్లూ వాడి



**అదీ సంగతి**


ఓ సంచార సేల్స్‌మెన్, తాననుకున్న దానికి ముందుగా ట్రిప్ ముగిసినందువల్ల, "శుక్రవారం తిరిగివస్తున్నాను" అని భార్యకు టెలిగ్రామ్ ఇచ్చాడు.

ఇంటికి తిరిగి వచ్చిన రోజున, తన భార్య పర పురుషుడితో పడక గదిలో ఉన్నట్లు కను గొన్నాడు. మెతక వాడైనందు వల్ల, జరిగిన విషయం యావత్తూ తన మామగారికి నివేదించాడు.

"అసలేమి జరిగిందో నేను కనుక్కుం టాను. నువ్వు తొందర పడవద్దు" అని సర్ది చెప్పాడు ఆ పెద్దమనిషి.

మర్నాడు మామగారు దరహాస వదనంతో, "నాకు తెలుసు, ఏదో కారణం వల్లనే ఇలాంటి పొరపాటు జరిగి ఉంటుందని. ఆమెకు నీ టెలిగ్రామ్ అందలేదట" అని ముగించాడు.

ఛాయ




సంరక్షణంతా అత్తగారు చూసుకునేది. ఇప్పుడు హఠాత్తుగా వాడితో తాను కుస్తీ పట్టాలంటే... ఏ రోజు కారోజే ఓ యజ్ఞం అయిపోతోంది... పోనీ మూర్తి ఉన్నాడంటే, తన పనులు తానే చేసుకోలేడు. ఇక పిల్లాడికేం చేస్తాడు? 'తన కిప్పుడు ఇద్దరు పసివాళ్లు!' - ఆ ఆలోచన వచ్చినపుడల్లా తనలో తానే నవ్వుకుంటుంది. మహిష మురిపెంగా.

బుజ్జిని క్రెషెలో చేర్పించి నెలయిపోయింది. మొదట్లో వాడు మారాంచేసినా, రానురాను అలవాటుపడిపోయినట్లే కనిపించాడు. తోటి పిల్లలతో ఆటలు, పాటలు వాడికి సంతోషంగా ఉన్నట్లు అనిపించింది మహిషకు. ఎందుకంటే సెలవు రోజున ఇంటి పట్టునుంటే, 'ఇవాళ మనం డాల్ హౌస్‌కి వెళ్లమా మమ్మీ?' అనడుగుతున్నాడు వాడంతాటవాడే. క్రెషెలో ఆడుకోవడానికి బొమ్మలెన్నో ఉంటాయనీ, అది 'డాల్ హౌస్' అనీ ఓ సారి మహిష అనడంతో, అప్పట్నుంచీ దాన్ని అలాగే పిలుస్తున్నాడువాడు. వాడి మాటలు ఆలకిస్తూంటే రోజంతా వాడితోనే గడపాలనిపిస్తూంటుంది మహిషకు. అంత ముద్దుగా ఉంటాయి వాడి పలుకులు. ఆ మధ్య క్రెషెలో చేర్పించి నప్పట్నుంచీ కబుర్లు ఎక్కువే చెబుతున్నాడు. తన స్నేహితుల గురించి పేరుపేరునా తెగ ముచ్చట్లు చెబుతూంటాడు మమ్మీకి, డాడీకీను. వాడు క్రమంగా ఆ వాతావరణానికి అలవాటు పడుతున్నందుకు ఆనందించింది మహిష.

ఆ రోజు - శనివారం కావడంతో మధ్యాహ్నం త్వరగా ఇంటికి బయలుదేరింది మహిష. తల్లిని చూసి ఆనందంగా నవ్వాడు బుజ్జి. దారి పొడవునా ఆ నాటి విశేషాలను, తాను ఆడుకున్న ఆటలను గూర్చి, స్నేహితులను గూర్చీ ఉత్సాహంగా చెప్పుకు పోతున్నాడు వాడు. వాడి ముద్దు పలుకులకు ముగ్ధురాలయిన మహిష వాణ్ణి ముద్దులు పెట్టుకుంది.

ఇంటికి వెళ్లీవెళ్లగానే వాడికి స్నానం చేయించి, బట్టలు మార్చి, పౌడరు రాసింది. అమ్మ ఒళ్లో కూర్చుని యాపిల్ తింటూ ఇంకా ఊసులు చెబుతూనే వున్నాడు బుజ్జి. 'ఊ' కొడుతూన్న మహిషకు వాణ్ణి ఓ విషయం అడగాలనిపించింది.

"ఒరే బుజ్జీ, నేనో విషయం అడుగుతాను, చెబుతావట్రా?" అంది. "వూ" అన్నాడు వాడు.

"రోజంతా డాల్ హౌస్‌లో ఉంటావు కదా? అక్కడ నీకు బాగా నచ్చిందీ, ఎక్కువ సంతోషం కలిగించేదీ ఏమిట్రా?" అనడిగింది. ప్రశ్న అర్థం కాలేదో ఏమో తల్లి ముఖంలోకి చూశాడు వాడు.

"అక్కడ బొమ్మలతో ఆడుకున్నప్పుడు నీకు ఎక్కువ బాగుంటుందా? నీ స్నేహితులతో కలిసి ఆడుతూ, పాడుతున్నప్పుడా? ఆయా కథలు చెబుతున్నప్పుడా? లేక, స్వీట్సు, బిస్కెట్సూ తింటూన్నప్పుడా?" వివరంగా అడిగిందామె.

ఓ క్షణం రెప్ప వేయకుండా తల్లి వంక చూసాడు బుజ్జి. "ఛీ, అవేమీ కాదు!" అన్నాడు. తెల్లబోయిందామె. "మరి,?" అంది.

"మరే ... మరే... నేను నీకోసం ఎదురు చూస్తూంటే... నన్ను తీసుకెళ్లడానికి నువ్వొస్తావే... నువ్వు కనిపిస్తావే... నాకు... నాకప్పుడే బోలెడు బావుంటుంది మమ్మీ!"

నిర్ఘాంత పోయింది మహిష. ఆ పసివాడి జవాబులో ఇమిడి వున్న భావం అర్థం కావడంతో, "బుజ్జీ!" అంటూ ప్రేమగా వాణ్ణి గుండెకు హత్తుకుని కన్నులు మూసుకుంది. అనుభూతి.

ఆక్షణంలో - మేత తినకుండా 'అంబా' అని అరుస్తూ తల్లి దగ్గరకు పరుగులు తీసే ఇంటి వారి లేగదూడ ఆమె మదిలో మెదిలింది. మాధుర్యంతో నిండిన లేగ పిలుపు వీనుల్లో మోగింది.

రాత్రి పడుకునేప్పుడు, " రేపే నా జాబ్‌కి రిజైన్ చేసేస్తున్నానండీ. బుజ్జి కాస్త పెద్దాడయ్యాక అవసరమైతే మరో జాబ్ చూసుకోవచ్చును" అంటూన్న భార్య పలుకులకు మొదట తెల్లబోయినా, తరువాత ఎంతో సంతోషించాడు మూర్తి.



### అనడానికి అడ్డేమిటి?

డెబ్భై అయిదేళ్ల పెద్దమనిషి తన పురుష సామర్థ్యం తగ్గినందుకు మొరపెడుతూ, వైద్యుడి వద్దకెళ్లాడు.

"నా పరిస్థితి ఇలా దిగజారినట్లు కనిపిస్తుందండీ; ఎందుకిలా అయిందో తెలియదు. ఎనభై ఏళ్ల నా మిత్రుడొకడు ఏమంటుంటాడంటే ..." అని ప్రారంభించాడు.

వైద్యుడు ఆయన మాటకు అడ్డం వస్తూ, "అనడానికేముంది లెండి? అనదల్చుకుంటే మీరూ అంటూ వుండవచ్చు" అన్నాడు.

ఛాయ